



# కరపత్రం

SINCE 2014

గురువారం నవంబర్ 07 2024 | సంపుటి :0 | సంచిక : 29 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ప్రజాభవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులోనూ ఈ సాంప్రదాయాన్ని కొనగ సాగిద్దామని అన్నారు. ఈ సమావేశం ఏర్పాటుకు చొరవ చూపిన బ్యాంకర్లు, స్పెషల్ సిఎస్ రామకృష్ణా రావు లను డిప్యూటీ సీఎం అభినందించారు. ఆది ప్రజా ప్రభుత్వం, ప్రజల పట్ల కమిట్మెంట్తో ఉన్నామని డిప్యూటీ సీఎం అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం కేవలం మహిళలు ఊరికే తిరగడానికి అని కొంతమంది

- బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన అవసరం లేదు.. హైడ్రా అనుమతులు ఇవ్వదు
- స్వయం సహాయక సంఘాల రికవరీ రేటు 98 శాతానికి పైగా ఉంది... వారికి పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వండి
- మహిళల గౌరవం, మర్యాదతో జీవించేందుకే ఉచిత బస్సు ప్రయాణం
- బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో ఉండాలి.. మాది ప్రజా ప్రభుత్వం ప్రజల పట్ల కమిట్మెంట్ ఉన్నాం

మిగతాది 2లో

## సైబర్ నేరస్థులతో జాగ్రత్త

- ఆదమరిస్తే ఉన్నదంతా దోచేస్తారు
- సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్లో శ్రీధర్ బాబు
- సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయన్న సిపి ఆనంద్





టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్-2024 హ్యాక్ 2.0ను జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కోసం చిత్రీకరించిన వీడియోలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సమ్మిట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు సైబర్ మోసాలపై మరింత అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. హ్యాక్ 2.0 కార్యక్రమానికి టాలీవుడ్ నటుడు అడివి శేష్ సైతం హాజరయ్యారు.

పేజి 2లో

## రాజకీయ లబ్ది కోసమే కులగణన

- ఇచ్చిన హామీలను అమలు చేయరెందుకు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఏలేటి



2 లో

## తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం



2 లో

## అమెరికా కమల ఓటమితో భారత కమలం బలపడుతుందా?

ప్రత్యేక వ్యాసం

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్.**

అమెరికా అధ్యక్ష ఎన్నికలు ముగిసాయి, డేమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ ఓడిపోయింది. మోడీ స్నేహితుడు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ సాధించి మళ్ళీ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.

### భారత్ అమెరికా ఎన్నికలలో పోలిక

ఈ సం.లో జరిగిన భారత పార్లమెంటు ఎన్నికల్లో మోడీని ఓడించాలని అమెరికా డీప్ స్టేట్ ముఠా, రెజిం చేంజ్ ముఠా,లెఫ్ట్ లిబరల్స్ తో కలిసి భారత కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టులు,అమెరికా ఓపెన్ సొసైటీ సోరోస్ ఫండ్ తో నడిచే ఎన్జీఓలు, జిహాదీ గ్యాంగులు, అర్బన్ నక్సల్స్,క్రిస్టియన్ లాబీలు కలిసి పనిచేసాయి. పార్లమెంట్ ఎన్నికల ముందు పంజాబ్ లో మోడీ పై దాడికి ప్రయత్నం జరిగింది.ఇది మోడీని చంపడానికేనని పరిశీలకులు అన్నారు. ఇలా అన్ని రకాల దాడిని తట్టుకొని మోడీ బిజెపిని నిలబెట్టాడు. మెజారిటీ తగ్గినా మోడీ మూడవసారి ప్రధానిగా పాలనా పగ్గాలు చేపట్టాడు.

దాదాపు ఇదే స్థితిని ట్రంప్ అమెరికాలో ఎదుర్కొన్నాడు.ఈ గ్యాంగులన్నీ ట్రంప్ ను ఓడించాలని పనిచేసాయి. 3 సార్లు ట్రంప్ పై హత్యా ప్రయత్నాలు జరిగాయి.

మొత్తానికి ట్రంప్ గెలిచి మళ్ళీ అమెరికా పగ్గాలు చేపట్టబోతున్నాడు.ట్రంప్ ను గెలిపించి అమెరికా ప్రజలు ప్రపంచానికి మంచి సందేశం ఇచ్చారు. జార్జ్ సొరోస్ లాంటి స్వార్థ శక్తులకు ఈ ఆటలు లాభమవుతాయేమో కాని ప్రపంచ క్షేమానికి ఈ కుట్రలు ప్రమాదకరమని అమెరికా ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారు.

### మోడీ ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసాం..రాహుల్ గాంధీ.

భారత పార్లమెంటు ఎన్నికల్లో గతం కంటే బిజెపికి సీట్లు తగ్గినాయి.ఇది మా విజయమని,ఇండి కూటమి విజయమని రాహుల్ గాంధీ అతి ఆత్మ విశ్వాసాన్ని ప్రకటించాడు.

మోడీ మూడవ విడత పాలన బలహీనపడ్డట్టేనని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు భావించాయి. కాని మోడీ బిజెపి జోరు కొనసాగుతూనే ఉన్నది.

ఐక్య రాజ్య సమితి సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యత్వ సాధన మోడీ ప్రతిభను చాటింది. చైనా భారత్ సరిహద్దు గొడవల సర్దుబాటు ఒప్పందం మోడీ చతురతను చాటింది.భారత ఆర్థిక స్థిరత్వం మోడీ పనితీరుకు అందం తొడిగింది.







బిజెపి జోరు హోరు తగ్గకుండా మోడీ పనిచేస్తున్న తీరుతో వైరిపక్షాలు నోరు తెరిచి చూస్తున్నాయి. అమెరికా డీప్ స్టేట్ కుట్రలకు జవాబు ఇస్తానని ప్రకటించిన మోడీ టీమ్ అమెరికా ఎన్నికల్లో ట్రంప్ గెలుపుకు ఏ విధంగా సహాయపడిందో విశ్లేషించుకొనే పని ఇప్పుడు మోడీ వ్యతిరేకులది.

### ట్రంప్ గెలుపు బంగ్లాదేశ్ రాజకీయాల్ని మార్చుతుందా?

ఖచ్చితంగా ట్రంప్ ఎన్నిక బంగ్లాదేశ్ రాజకీయాల్ని మార్చబోతున్నది.

బైడెన్ టీమ్ డీప్ స్టేట్ తో కలిసి బంగ్లాదేశ్ లో రెజిమ్ చేంజ్ కుట్రను అమలు చేసింది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన షేఖ్ హసీనాను పదదోసి బైడెన్ గ్యాంగ్ తన తోలుబొమ్మ ముహమ్మద్ యూనస్ ను అక్రమంగా కుర్చీలో కూర్చోబెట్టింది.

ఇప్పుడు ట్రంప్ ఎన్నికతో బంగ్లాదేశ్ లో ఊహించని పరిణామం చోటు చేసుకోబోతుంది.

బంగ్లాదేశ్ లో మరో ప్రజా విప్లవం రాబోతున్నదని అప్పుడే విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని ప్రకటిస్తున్నారు.

### రాహుల్ గాంధీ ఆత్మ స్థైర్యం సంగతేమిటి?

హర్యానా అమెరికా ఎన్నికలు భారత రాజకీయాల్లో పెను మార్పులు తీసుకురాబోతున్నాయి.ఈ నెలలో మహారాష్ట్ర ఝార్ఖండ్ ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమని ప్రతిపక్షాలు నీళ్ళు నములుతున్నాయి.రాహుల్ గాంధీ బాడీ లాంగ్వేజ్ కూడా ఇదే చెబుతున్నది. రాహుల్ గాంధీలో నిన్నటి ఆత్మ విశ్వాసం సన్నగిల్లిన విషయం లోకం గ్రహించింది.

**2024 ఎన్నికల్లో మోడీని ఓడించాలని ఈ దేశ వ్యతిరేక శక్తులన్నీ జరిపిన కుట్రకు రాహుల్ గాంధీని కేంద్ర బిందువుగా చేసాయి.**

మోడీ ఓటమితో దేశాన్ని అస్థిరపరచాలని,దేశ వికాసాన్ని,అభివృద్ధిని ఆపాలని జరిగిన కుట్రలను నిలువరించాడు మోడీ. మెజారిటీ తగ్గినా మోడీ విజయం సాధించాడు.

ఇప్పుడు ట్రంప్ విజయంతో ఈ ప్రపంచ శాంతికి భంగం కలిగించే శక్తులన్నీ దిక్కులు చూస్తున్నాయి.రాహుల్ గాంధీ కూడా ఇప్పుడు అదే స్థితికి చేరుకున్నాడు.

### ట్రంప్ గెలుపు భారత్ కు లాభకరమేనా!

అవును, ట్రంప్ గెలుపు భారత అఖండతకు, రక్షణకు, వికాసానికి ఖచ్చితంగా దోహదపడుతుంది.

మోడీ ట్రంప్ స్నేహం ఈ విషయాన్ని రుజువు చేయడం చూస్తాము.

ట్రంప్ తన గెలుపుతో భారత్ పట్ల సుహృద్భావం ప్రకటించాడు. మోడీ ని ప్రపంచం ప్రేమిస్తున్నదని ప్రశంసిస్తూ ట్రంప్ వెంటనే భారత్ పట్ల తన భవిష్యత్ భావాన్ని బహిరంగంగా చాటుకున్నాడు.

**అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నిక ప్రపంచ శాంతికి దోహదపడాలని అందరూ కోరుకుంటున్నారు.**

**లోకా సమస్తా సుఖినోభవంతు**

## జిల్లాలో మొదలైన సర్వే

**ఇంటింటికీ స్టిక్కర్లు అతికించిన ఎన్యుమరేటర్లు**

**9వ తేదీనుంచి పూర్తి వివరాలు సేకరణ**



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు రేవంత్ సర్కార్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో ఎన్యుమరేటర్లు తొలిరోజు తమకు కేటాయించిన ఇళ్లకు స్టిక్కర్లు అతించే పని చేపట్టారు. ఇలా ఇంటికి స్టిక్కర్లు అతికించాక 9వ తేదీ నుంచి కుటుంబాల వివరాలు సేకరిస్తారు. ఏయే ప్రశ్నలు అడిగేది కరపత్రం రూపంలో అందచేస్తున్నారు. సర్వే కోసం 80 వేల మంది ఇన్యుమరెటర్లు, 18 వేల మంది సూపర్ వైజర్లకు శిక్షణ పూర్తి అయ్యింది. సిబ్బంది..ఇంటింటికి వెళ్లి స్టిక్కర్స్ అంటించి సర్వే సమాచారం ఇన్యుమారేటర్లు ఇస్తున్నారు. నవంబర్ 9 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మొదలు పెట్టనున్నారు. సర్వేలో మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబ సమాచారం సేకరణ ఉంటుంది. అందులో 56 ప్రధాన ప్రశ్నలు కాగా.. మరో 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి. రెండు పార్టులుగా పార్టు-1, పార్టు-2గా ఎనిమిది పేజీల్లో

# ఈ ప్రభుత్వం అశాశ్వతం..

# మేమే శాశ్వతం

మొదటిపేజీ తరువాయి

కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు. కేబినెట్‌లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలు ఉన్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీ లు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. కోహినూర్ హోటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదు.. సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. పొంగులేటి అరెస్ట్ అవుతాడంటూ అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారని ప్రశ్నించారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే




దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు

చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గొట్టంగాళ్లకు భయపడేవాడు ఎవడు లేడు. వీళ్ల అక్రమసంబంధం బయటపెడుతాం. అన్ని ఒక్కటే రోజు బయటపెడితే ఇవాళే దీపావళి పండుగ అయిపోతది. ఇంకా రాయదుర్గంలో 84 ఎకరాలు, ఐవీఆర్సీఎల్ కంపెనీ వ్యవహారాలు.. ఒక్కొకటిగా వీళ్ళ బట్టలు అన్ని విప్పి నగ్నంగా నిలబెట్టే బాధ్యత మా పార్టీది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

అది వాస్తవం కాదని తెలిపారు. మహాలక్ష్మి పథకం మహిళలు గౌరవం మర్యాదలతో జీవించేందుకు దోహద పడుతుంది అన్నారు. మహిళలు బయటకు రావాలి ప్రపంచాన్ని చూడాలి, అవకాశాలు తెలుసుకోవాలి.. వ్యాపారాలు చేయాలి ఆర్థికంగా బలోపేతం కావాలి.. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశం అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు అధికంగా బలోపేతం అవుతారు, తద్వారా కుటుంబం బలోపేతం అవుతుందని వివరించారు.

స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించిందని, వీలైతే అంతకుమించి వడ్డీ లేని రుణాలు ఇస్తాం అన్నారు. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి, బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి.. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలని కోరారు.

ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది, అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉందని.. బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాల మహిళలకు తక్కువ వడ్డీ రేట్లు ఎక్కువ మొత్తంలో రుణాలు ఇవ్వాలని అన్నారు.

మహిళల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వమే బస్సులు కొనుగోలు చేసి వారికి లీజుకు ఇవ్వాలని ఆలోచన సైతం చేస్తున్నట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.

ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, మధ్యతర (smse) పరిశ్రమ క పార్కులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.. ఈ కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేకంగా కేటాయింపులు చేస్తున్నట్టు తెలిపారు. బ్యాంకర్లు విశాలా దృక్పథం గొప్ప హృదయం తో సహకరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది అన్నారు.

స్వయం సహాయక సంఘాల సభ్యులు 12 వేల కోట్ల పైగా టర్నోవర్ చేస్తున్నారు.. ఇదే సమయంలో గిరిజన ప్రాంతాల్లోని సంఘాలు సుమారు 200 కోట్ల వరకు తీసుకున్న రుణాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు. వారు తీసుకున్న రుణాలు మాఫీ చేయడం లేదంటే వన్ టైం సెటిల్మెంట్ చేసే అవకాశాన్ని పరిశీలించాలని తెలిపారు.

హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం, వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

వ్యవసాయం తర్వాత పెద్ద సంఖ్యలో ఉపాధి కల్పించేది సూక్ష్మ, మధ్యతర పరిశ్రమలే (MSME). పెద్ద సంఖ్యలో ఇండస్ట్రియల్ పార్కులు తీసుకువస్తున్నాం, బ్యాంకర్లు సహకరించాలని కోరారు.

తెలంగాణను గొప్ప రాష్ట్రంగా, ప్రోగ్రెసివ్ స్టేట్ గా ముందుకు తీసుకువెళ్లాలనుకుంటున్నాం, బ్యాంకర్లు విస్తరించాలని కోరుకుంటున్నాం బ్యాంకర్లు పెరిగితే రాష్ట్రము పెరుగుతుందని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, SERPసీఈఓ దివ్యదేవరాజన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ tk శ్రీదేవి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ది కోసమే కులగణన

మొదటిపేజీ తరువాయి

భాజపా కులగణనకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కేవలం కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసమే కులగణన చేస్తున్నారని ఆయన విమర్శించారు. దీనిపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా? అని నిలదీశారు. వాటిని నెరవేర్చకుండా కులగణన పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అది ఏమయ్యిందో ఎందుకు నిలదీయడంలేదన్నారు.

42శాతం శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఎందుకు అమలుచేయడం లేదన్నారు. ప్రభుత్వం కోర్టుల పేరు మీద తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. మంత్రి పదవుల్లో ఎంతమంది బీసీలున్నారని నిలదీసారు. ప్రభుత్వానికి రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు. కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలి. స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కులగణన చేపడుతున్నారా? రూ.20 వేల కోట్ల బీసీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలి. సమగ్ర సర్వే పేరుతో గతంలో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో రేవంత్ సర్కార్ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇటీవల రాష్ట్రానికి రాహుల్ గాంధీ వచ్చారు. ఆయనకు కులగణన గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? కుల గణనపై ఓపెన్ డిబేట్‌కు ముఖ్యమంత్రి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అందులో పాల్గొనేందుకు ఎక్కడికి రమ్మంటారో ఆయన చెప్పాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. కాగ్రెస్ ఇచ్చిన హామీలను

## తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

**సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది**

**దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు**

**జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం**



మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కెర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సర్వే సక్సెస్ అవుతుందని తెలిపారు. అందరి సలహా సూచనలు తీసుకున్న తర్వాతనే సర్వే ప్రశ్నలు తయారు చేశామన్నారు. ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎలాంటి పత్రాల జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానిక మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ అధికారులు హాజరయ్యారు.గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18, 723 మంది ఇన్యుమరెటర్లు, 1870 మంది సూపర్ వైజర్లను ప్రభుత్వం నియమించింది. గ్రేటర్‌లో నేటి నుంచి 8 వరకు అంటే.. రెండు రోజుల పాటు మొదట ఇంటింటికి వెళ్లి సర్వే సమాచారాన్ని సిబ్బంది ఇవ్వనుంది.

# సైబర్ నేరస్థులతో జాగ్రత్త

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి. సైబర్ సెక్యూరిటీకి వారి అమూల్యమైన సూచనలు ఎంతో అవసరం. సైబర్ నేరాలు కట్టడి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్నాం. హైదరాబాద్ రియల్ గ్లోబల్ సైబర్ సిటీగా రూపొందుతోంది. ప్రజా శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. సైబర్ మోసాలకు గురి కాకుండా తెలంగాణ ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మనల్ని మోసం చేసేందుకు కేటుగాళ్లు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. మాటలు చెప్పి బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తారు. అపరిచితుల నుంచి వచ్చే ఎటువంటి ఫోన్ కాల్స్, మెయిల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించవద్దు. ఒకవేళ స్పందిస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదును ఇట్టే మాయం చేస్తారు. ఈ సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కోట్ల రూపాయలు రికవరీ చేసి బాధితులకు అందజేశాం అని చెప్పారు.ఈ ఏడాది సైబర్ నేరాలు 24 శాతం



పెరిగాయని హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. రాష్ట్రంలో 36 రకాల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్టులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతులే నేరస్థుల ఉచ్చులో చిక్కుకుని మోసపోతున్నారన్నారు. ఇటీవలే 28 మంది సైబర్ నేరగాళ్లను రాజస్థాన్‌లో అరెస్టు చేశారని గుర్తుచేశారు. వారంతా దేశ వ్యాప్తంగా 243 కేసుల్లో నిందితులుగా ఉన్నారని చెప్పారు.. 28 కేసులు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. సుదూర ప్రాంతాల్లో కూర్చుని సైబర్ నేరస్థులు నేరాలకు పాల్పడుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి వారిని అరెస్టు చేయడం సవాళ్లతో కూడుకున్న పని. అరెస్టు చేయడానికి వెళ్లిన సమయంలో స్థానికులు దాడులకు పాల్పడుతున్నారు. చాలా సవాళ్ల మధ్య సైబర్ నేరస్థులను తెలంగాణ పోలీసులు పట్టుకువస్తున్నారు. ఈ సంవత్సరం రూ.35.8 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చామఅని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ పాల్గొన్నారు.

# కాలువలో పడి ఇద్దరు మృతి






**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ సమీపంలో గల రాయరావు చెరువు కాలువలో ద్విచక్ర వాహనం పైన వెళుతున్న రాములు 35, నర్సింలు 30 ప్రమాద వశాత్తు ఇద్దరు పడి మృతి. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగినట్లుగా సిఐ జాన్ రెడ్డి, ఎస్సి లింగం తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు. శవ పరీక్ష నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని బోరున విలపించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు


# పసి పిల్లల్ని పీడిస్తున్న దద్దుర్ల జ్వరాలు.

## ప్రత్యేక ఇంటర్వ్యూ.

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్.




తెలంగాణ వ్యాప్తంగా పసి పిల్లల్లో ఎఫ్ ఎం డి వ్యాధి ప్రబలింది. మన మేడ్చల్ లో కూడా ఈ వైరల్ జ్వరాలు పిల్లల్ని వేధిస్తున్నాయి.ఎఫ్ ఎం డి అంటే ఫుట్ అండ్ మౌత్ డిసీస్ అని అర్థం. దీన్ని హూఫ్ అండ్ మౌత్ జ్వరం అని కూడా అంటారు.ఈ వ్యాధి శాస్త్రీయ నామం "ఆప్తే ఎపిజూటికే" లేదా ఆప్తే జ్వరం.ఈ వ్యాధి సోకిన పిల్లలకు జ్వరం, దద్దుర్లు వస్తాయి. పిల్లల చేతులపై, అరి చేతులపై,కాళ్లపై, తొడలపై, పిరుదులపై, పిరుదుల మధ్య దద్దుర్లు వస్తాయి.నోటిలో పెదవుల లోపలి భాగంలో,నాలుకపై,చంపల లోపలి భాగంలో ఎర్రని దద్దుర్లు కనిపిస్తాయని డాక్టర్....... వివరించారు.ఈ వ్యాధి కేవలం పిల్లలకే వస్తుందని మేడ్చల్ లోని "ఆది చిల్డ్రన్స్ క్లినిక్" నడుపుతున్న ప్రముఖ పిల్లల వ్యాధి నిపుణుడు డా.బి.నరేష్ గౌడ్ కరపత్రం ప్రతినిధితో జరిగిన ఇంటర్వ్యూ లో చెప్పారు.మేడ్చల్ లో చుట్టు పక్కల చాలా మంది పిల్లలు ఈ వ్యాధితో సతమత మవుతున్నారని అన్నారు.ఈ వైరల్ వ్యాధి కేవలం చిన్న పిల్లలకు మాత్రమే సోకుతుందని, పిల్లల్ని శుభ్రమైన వాతావరణంలో ఉంచాలని అన్నారు.పిల్లల్లో ఒకరి నుంచి ఒకరికి ఈ జ్వరం అంటుకుంటుందని,దగ్గినా,తుమ్మినా,సొల్లు తాకినా ఈ వైరస్ ఇతరులకు సోకుతుందని చెప్పారు.కాబట్టి పిల్లల్ని ఇతర పిల్లలతో దూరంగా ఉంచాలని అన్నారు.ఈ వ్యాధి సోకిన పిల్లలను ఒక వారం పాటు ఈ జ్వరం వేదిస్తుందని చెప్పారు.శరీరంపై దద్దుర్లు లేచి కొందరికి బొబ్బలుగా, పొక్కులుగా కనిపిస్తుందని అన్నారు.ఈ బొబ్బలు చిట్లి పిల్లలకు మంటలు పుట్టి వేధిస్తాయని డాక్టర్ నరేష్ గౌడ్ తెలియజేసారు.శరీరంపై దద్దుర్లు కనిపించగానే మీ దగ్గరలోని డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు.ఆరోగ్యవంతులైన మీ పిల్లల్ని ఈ సీజన్ లో ఇతర పిల్లలతో సాధ్యమైనంత దూరంగా ఉంచాలని అన్నారు.ఈ వ్యాధి సోకిన పిల్లలు అవస్థల పాలై ఏడుస్తారని, విసుక్కోకుండా పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.మేడ్చల్ చుట్టు పక్కల ప్రభలుతున్న ఈ విష జ్వరం పట్ల పిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నరేష్ గౌడ్ అన్నారు.మీ పిల్లల్ని పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచాలని, మురికి నీళ్ళకి దూరంగా ఉంచాలని చెప్పారు.



డా.బి.నరేష్ గౌడ్
M.B.B.S,.M.D. Paediatrics

# రోడ్డు ప్రమాదంలో మరణించిన జె లలిత్ మోహన్.



**కరపత్రం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా "కరుణాకర్ మల్లిగారి" నవంబర్ 6**
శ్రీ జె.లలిత్ మెహన్ (సీనియర్ అసిస్టెంట్) డిఇఓ ఆఫీస్ పనిచేస్తూ, గత సెప్టెంబర్ నెలలో రోడ్డు ప్రమాదానికి గురై నిన్న ఉదయం మరణించినారు.వారికి ప్రజావాణి నందు హాల్ ఈ రోజు మధ్యాహ్నంప 2:30 గంటలకు నివాళులు అర్పించి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో అతని సేవలను కొనియాడుతూ, రోడ్డు పై ప్రయాణించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, టూ వీలర్ వాహనచోదకులైతే విధిగా హెల్మెట్ ధరించాలని. కారులో ప్రయాణించే వారైతే సీట్ బెల్ట్ తప్పనిసరియని. మొబైల్ మాట్లాడుతూ, చూస్తూ డ్రైవింగ్ చేయకూడదని, వేగం కన్నా ప్రాణం మిన్న అని. డ్రైవింగ్ చేసే క్రమంలో ధ్రుష్టినంత రోడ్డు పై కేంద్రికరించి, ప్రశాంతంగా ఉంటూ, వేగాన్ని నియంత్రిస్తూ, నిదానంగా డ్రైవింగ్ చేయాలని, ట్రాఫిక్ నియమాలు ప్రతీ ఒక్కరూ తుచా తప్పకుండ పాటించాలని, సురక్షితంగా మీ మీ గమ్యాస్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఇఓ, విజయ లక్ష్మి కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎల్. రాంమోహన్ ,ఐడిఓసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

**- కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**

**కరపత్రం మేడ్చల్ జిల్లా "కరుణాకర్ మల్లిగారి"నవంబర్ 6**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన సర్వేను ఈ రోజు ఉదయం మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కమీషనర్ బట్టు నాగిరెడ్డితో కలిసి కుల గణన సర్వేను ప్రారంభించిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ ఈ సర్వేను తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా




తీసుకుందని ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో భాగం కావాలని,ప్రతి కుటుంబ సభ్యులు వచ్చే అధికారులకు సహకరించాలని,అనంతరం ఎన్యుమరేటర్లకు,సూపర్వైజర్లకు కేటాయించిన ఏరియాలలో సర్వే చేస్తారని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలుపుతూ ఈ సర్వే ద్వారా మన సమాజంలోని ప్రతి కుటుంబం యొక్క సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి మరియు కులగణన సర్వే కీలకమని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ బట్టు నాగిరెడ్డి,మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి,వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,కౌడే మహేష్ కురుమ,తుడుం గణేష్,జంగా హరికృష్ణ యాదవ్,నారెడ్డి రవీందర్ రెడ్డి,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ కార్యదర్శి లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపల్ అధికారులు,సిబ్బంది,ఉపాధ్యాయులు,అంగన్ వాడీ టీచర్లు,ఆర్పీలు,మహిళా సంఘాల నాయకురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కరపత్రం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా "కరుణాకర్ మల్లిగారి" నవంబర్ 6**
124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కమలమ్మ కాలనీ కి చెందిన ఓనమల (59) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. రాజు పటేల్, సురేష్, ప్రకాష్, రవి, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ప్రతిసారి విమర్శించడమే పనిగా పెట్టుకున్నరు



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 6**
ఆబాది జమ్మికుంట గుండ్ల చెరువులో చేప పిల్లలను కలిపే కార్యక్రమంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ గత లో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని మాట్లాడుతున్న సందర్భంగా దేశిని స్వప్నకోటితో పాటు కాంగ్రెస్ లీడర్ లందరూ అడ్డుకొని మరి టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూములు ఎందుకు ఇవ్వలేదు దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు దళిత బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదు బీసీ బందు అందరికీ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించడం జరిగింది. ఇది ప్రభుత్వ కార్యక్రమము టీఆర్ఎస్ పార్టీ ప్రోగ్రాం కాదు అని అడ్డుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులందరికీ న్యాయం జరిగే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణాశాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో పాటు హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి ప్రజలందరికీ న్యాయం జరిగేలాగా చేస్తున్న సందర్భంగా ఇంత మంచి పనులు చేస్తుంటే ఓర్వలేని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ప్రతిసారి విమర్శించడమే పనిగా పెట్టుకున్నట్టు మాట్లాడుతున్నాడు ఇంకోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పైన అధికార కార్యక్రమంలో మాట్లాడితే సహించబోమని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న. సుంకరి రమేష్ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్లు స్వరూప శ్రీహరి. పిట్టల శ్వేత రమేష్. శ్రీపతి నరేష్. పొనగంటి సారంగం. పొనగంటి రాము. కుదాడి రాజన్న. దిడ్డి రాము. రవి కంటి రాజు. గుల్లి పుల్లమ్మ కాంగ్రెస్ నాయకులు గంగారం మహేష్ ముదిరాజ్ సహకార సంఘం జిల్లా కార్యదర్శి రాకేష్ ఎండి సలీం ముద్దమల్ల రవి అజయ్ లింగారావు వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# కుల గణన సర్వే పరిశీలించిన కాంగ్రెస్? నేతలు

**- నెమలి అనిల్ కుమార్**









**కరపత్రం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా "కరుణాకర్ మల్లిగారి" నవంబర్ 6**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే బుధవారం ప్రారంభం అయింది. మల్లాపూర్ డివిజన్?లో జరుగుతున్న ఇంటింటి సర్వే తీరును గ్రేటర్ కాంగ్రెస్? నాయకుడు నెమలి అనిల్? కుమార్? పరిశీలించారు. ఇంటి యాజమాని పేరుతో తొలిరోజు స్టిక్కర్లు అందజేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యూమరేటర్లుకు కుటుంబ వివరాలు అందించి సహకరించాలని కోరారు. దీంతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్దిదారులకు పారదర్శకంగా అందించేందుకు సులభంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెల్లం శ్రీనివాస్ ఎస్సీ సెల్ అడ్వైసర్ పి జి .సుదర్శన్ , మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు రఘువర్ధన్ , హరికృష్ణ , చిన్న తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంట మున్సిపల్ పరిధిలో ఇంటింటా సర్వే.

**- మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.**

**కరపత్రం దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా "కరుణాకర్ మల్లిగారి"**
నవంబర్ 6 వజ్రెష్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై,మేడ్చల్ సామాజిక,ఆర్థిక,ఉపాధి,రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంమేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై,మేడ్చల్భం సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకట్ గోపాల్,మున్సిపల్ 4 వ వార్డు కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డితో



పాటు పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించినారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వలందాస్ మురళి గౌడ్ ,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బాణాల జనార్ధన్ రెడ్డి సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,బాబు మున్సిపల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోత్కుల మల్లేష్ యాదవ్ గారు,మున్సిపల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బొల్లాబోయిన నాగమణి మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంకుంట జగదీశ్ ,మున్సిపల్ కాంగ్రెస్ ఓబిసి సెల్ ఉపాధ్యక్షుడు టిఆర్ రవీందర్ గౌడ్ ,మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామిడి శశిధర్ రెడ్డి మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ ,మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతల మనోహర్ రెడ్డి వార్డుల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిసేని హరికృష్ణ ,తలగామ జగన్,వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలకుర్తి భాను నాయకులు నక్క మల్లేష్ గౌడ్,చింతల మణిదీప్ రెడ్డి కట్ట శ్రీకాంత్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# బుల్లెట్ లాంటి రీటా

డాన్ కాదు... పోలీస్ కాదు... కానీ చేతిలో మాత్రం రివాల్వర్. బుల్లెట్‌లాంటి ఆ అమ్మాయి పేరు రీటా. మరి ఆమె ఎవరు? గన్ ఎందుకు చేతపట్టిందనేది తెలియాలంటే 'రివాల్వర్ రీటా' చూడాల్సిందే. కీర్తి సురేశ్ ప్రధాన పాత్రధారిగా జేకే చంద్రు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సుధన్ సుందరం, జగదీశ్ పళనిస్వామి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని హాస్య మూవీస్ పతాకంపై రాజేశ్ దండా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. ఆన్ ది వే... అంటూ రీటా పాత్రలో ఊరించింది కీర్తిసురేశ్. యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో కూడిన కథతో ఈ చిత్రం రూపొందుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా చిత్రాన్ని విడుదల చేస్తామని రాజేశ్ దండా ఓ ప్రకటనలో తెలిపారు. రాధికా శరత్‌కుమార్, రెడిన్ కింగ్‌స్లే తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: సీన్ రోల్డాన్.

# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట



అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. అతడిపై నంద్యాలలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఏపీ అసెంబ్లీ ఎలక్షన్స్(2024) సమయంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసును కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గత నెల 25న విచరాణకు రాగా.. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అంతేగాకుండా ఈ కేసుకు సంబంధించి నవంబరు 6న తుది తీర్పు ఇవ్వనున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. దీంతో నేడు ఈ కేసు విచారణకు రాగా.. అతడిపై ఉన్న కేసును కొట్టివేసింది. అసలు ఏం జరిగిందంటే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ నంద్యాల శాసనసభ వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఇంటికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆయన్ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అయితే ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా నంద్యాలలో అల్లు అర్జున్, శిల్పా రవి ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులకు రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. ఆర్వో ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అల్లు అర్జున్, శిల్పా రవిలపై కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 188 కింద ఈ కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 71/2024గా కేసు రిజిస్టర్ చేసినట్టు సమాచారం.

## కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సాయి దుర్గతేజ్




కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ స్టార్ నటుడు సాయి దుర్గ తేజ్ దర్శించుకున్నారు. అలిపిరి నడక మార్గం గుండా తిరుమల చేరుకున్న సాయి దుర్గ తేజ్.. బుధవారం ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి.. పట్టువస్త్రంతో సత్కరించారు. మరోవైపు అల్లు అర్జున్ సతీమణి స్నేహ రెడ్డి కూడా ఇవాళ తిరుమలేశుడిని దర్శించుకున్నారు. కాగా, సాయి దుర్గ తేజ్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం 18. రోహిత్ కేపీ దర్శకత్వం (డెబ్యూ) వహిస్తున్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్నారు. కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోంది.

## యంగ్ చాప్ నందమూరి తారక రామారావు స్పెషల్ పోస్టర్ విడుదల

# పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన డైరెక్టర్

లెజెండరీ నటుడు ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు నటుడిగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌ని దీపావళి కానుకగా విడుదల చేసిన విషయం తెలిసిందే. యంగ్ చాప్ నందమూరి తారక రామారావు పుట్టిన రోజు కావడంతో డైరెక్టర్ వైవిఎస్ చౌదరి స్పెషల్ పోస్టర్ తో పాటు స్పెషల్ మెసేజ్ ని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో స్టైలిష్ లుక్‌లో ఎన్టీయార్ ఆకట్టుకుంటున్నాడు. అందరికీ నమస్కారం, 'అడవి రాముడు' సినిమాలో విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారి పాత్ర.. అడవికి తిరిగి రాక సందర్భంగా.. 'ఎన్నాళ్లకెన్నాళ్లకెన్నాళ్లకు.. ఎన్నెల్లు తిరిగొచ్చే మాకళ్ళకు..' అని పాడుకుంటూ గూడెం ప్రజానీకం సంబరాలు చేసుకున్న చందాన.. డైనమిక్ డైరెక్టర్ 'వై.వి.ఎస్.చౌదరి'గారి దర్శకత్వంలో మా 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ ' సంస్థ.. విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.' గారి ముని




మనవడు 'నందమూరి తారక రామారావు'ని కథానాయకుడిగా పరిచయం చేస్తూ.. ఇటీవల విడుదల చేసిన 'షో రీల్'కు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'తెలుగు' సినిమా ప్రేక్షకులు మరియూ 'నందమూరి' వంశ వీరాభిమానులు, ఇతర 'తెలుగు' కథానాయకుల అభిమానులందరూ 'బ్రహ్మరథం' పట్టారు. అంతేకాకుండా.. 'నందమూరి' కుటుంబానికి సంబంధించిన 'ప్రతి ఒక్కరూ' వ్యక్తిగతంగానూ.. మరియూ శ్రీమతి 'నారా భువనేశ్వరి' గారు, 'కళ్యాణ్ రామ్' గారు, 'నందమూరి తారక రామారావు' గార్లు.. సోషల్ మీడియా ద్వారా.. ఇంకా అనేకమంది సినీ, రాజకీయ, వ్యాపార మరియూ ఇతర రంగాల ప్రముఖులెందరో.. మా 'నందమూరి తారకరామారావు' (ఎన్.టి.ఆర్.)ని ఆశీర్వదిస్తూ, అభినందిస్తూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు. మా కథానాయకుడైన 'నందమూరి తారక రామారావు'కి ఇంతటి అత్యద్భుతమైన స్పందన మరియూ ప్రశంసలు అందుతున్న సందర్భంలో.. మా 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' సంస్థ.. ఆనందంతో ఉప్పొంగిపోతూ.. వారందరికీ మా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటోంది. 'భువి' నుంచి వీరందరి ఆశీస్సులతో పాటు.. 'దివి' నుంచీ విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారు, 'నందమూరి హరికృష్ణ'గారు, 'నందమూరి జానకిరామ్'గార్ల ఆశీస్సులు.. మా కథానాయకునికి, మా సంస్థకి ఎప్పటికీ లభిస్తూనే ఉంటాయి.

# మిస్టర్ బచ్చన్ సినిమాపై రానా సెటైర్లు




ఇండియన్ సినీ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక యూఏఈ రాజధాని అబుదాబిలో గత నెల అంగరంగా వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. కాగా దీనికి సంబంధించిన ఫుల్ వీడియోను ఐఫా నిర్వహాకులు తాజాగా విడుదల చేశారు. ఇక ఈ అవార్డుల వేడుకలో దగ్గుబాటి రానాతో పాటు హనుమాన్ ఫేం తేజ సజ్జా హోస్ట్‌లుగా చేసి సినీ తారలతో పాటు ప్రేక్షకులను అలరించారు. అయితే ఈ వేడుకలో రానా, తేజ సజ్జా రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాపై పంచ్‌లు వేయగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ఈ ఏడాది హైయెస్ట్ హై చూసారు లోయెస్ట్ లో కూడా చూసారు. అంటూ అనగా.. తేజ సజ్జా ఉండి.. హైయెస్ట్ హై కల్కి.. మరి లోయెస్ట్ లో అనగానే రానా ఉండి మిస్టర్ బచ్చన్ అంటూ కామెంట్ చేశాడు. దీంతో ఈ సెటైర్ బాగా పేలింది. సోషల్ మీడియాలో కూడా ఎక్కడ చూసిన ఇదే కనిపిస్తుంది. అయితే ఈ విషయం హరీశ్ శంకర్ వద్దకు కూడా చేరగా.. దీనిపై రిప్లయ్ ఇచ్చాడు. ఒక అభిమాని ఈ వీడియోను పోస్ట్ చేస్తూ.. మళ్లీ రవితేజతో హిట్టు ఎప్పుడు కొడతావు అన్న అంటూ హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశాడు. దీనికి హరీశ్ సమాధానమిస్తూ.. ఎన్నో విన్నాను తమ్ముడు అందులో ఇది ఒకటి. అన్ని రోజులూ ఒకేలా ఉండవు నాకైనా ఎవరికైనా అంటూ రాసుకోచ్చాడు. దీంతో ఇది చూసిన నెటిజన్లు హర్ట్ అయినట్లు ఉన్నాడు అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# మూడు భాగాలుగా 'రామాయణ'

## మొదటి భాగం 2026, రెండో భాగం 2027 దీపావళికి

రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణుడిగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ'. అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతలు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.

